క్లుప్తంగా

కలిసికట్టుగా పని చేయాలి

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్ నాయకులు కలిసిక ట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించాలని ఎమ్మె ల్సీ నియోజకవర్గ ఇన్‌చార్జి దండే విఠల్ అన్నా రు. శనివారం నాయకులు, కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఎలాంటి గ్రూపు రాజకీ యాలు చేయకుండా అందరూ కలిసి కట్టుగా ఎన్నికల ప్రచారం చేయాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాల న్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్య ర్థి భూక్యా జాన్సన్ నాయక్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పరామర్శ

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజు లమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలు సుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న శనివారం మంత్రి నివాసానికి చేరుకొని పరా మర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని పెర్కగూడ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు తోట భాస్కర్, తోట కమలాకర్ ఈనెల 10న అమిత్ షా సభకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. కాగా.. హైద రాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. శనివారం బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు రమేశ్ రాథోడ్ వారిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

ఇంద్రవెల్లి: సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని అవినాష్ మహ రాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని హనుమాన్ ఆలయంలో హనుమాన్ చాలీసా నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో చింతావార్ ప్రకాష్, ఫడ్ విశ్వ నాథ్ ,బాబు ముండే, దేవిదాస్, లహనే గిరిధ్, గైను పాల్గొన్నారు.

'రేవంత్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలి'

ఎదులాపురం: కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్యను గురించి టీపీసీసీ అధ్యక్షుడు రేవం త్ రెడ్డి అభ్యంతకర వ్యాఖ్యలు చేయడం సరికాదని జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కాళ్ల విఠల్ అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. సీనియర్ నాయకుడని కూడా చూడకుండా చులకనంగా మాట్లాడడం ఎంత వరకు సమ జసమన్నారు. బేషరుతుగా పొన్నాలకు క్షమాప ణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు జైపాల్, వైభవ్, సంతోష్ ,రాజేశ్వ ర్, వెంకటి, శివశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముస్తాబైన దుర్గాదేవి ఆలయం

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ దుర్గా దేవి ఆలయంలో నేటి నుంచి నవరాత్రోత్స వాలు ప్రారంభం కానున్న సందర్భంగా దుర్గా దేవి ఆలయం ముస్తాబైంది. శనివారం మండ లంలోని ముత్నూర్‌లోని దుర్గాదేవి ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. నవరాత్రోత్సవాలను పురస్క రించుకొని ఈనెల 15 నుంచి 23 వరకు ప్రతీ రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

'బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి'



మాట్లాడుతున్న అనిల్‌జాదవ్

ఇచ్చోడ: బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెం దుతుందని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ అన్నారు. శనివారం మండలం లోని అడేగామ(బి), జల్దా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ హయాం లో ప్రతిఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరాయ న్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి బీఆర్ ఎస్‌ను గెలిపించాలని కోరారు. అడేగామ(బి), జల్దా గ్రామాల్లో అర్హులైన ప్రతిఒక్కరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందచేస్తామన్నారు. కార్యక్ర మంలో సర్పంచులు కద వనిత సుభాష్, జ్యోతి నందకిశోర్, ఎంపీపీలు నిమ్మల ప్రీతం రెడ్డి, తుల శ్రీనివాస్, మండల కన్వీనర్ కృష్ణా రెడ్డి, మోహరాజ్ అహ్మద్, గాడ్గే సుభాష్, సోన్ కాంబ్లే కృష్ణకుమార్, తిరుమల్‌గౌడ్, లోక శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిపక్షాలను నమ్మవద్దు

ఎన్నికల సమయంలో వచ్చే ప్రతిపక్షాలను న మ్మవద్దని అనిల్‌జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విఠల్‌రెడ్డి గార్డెన్‌లో బీఆ ర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించా రు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ ప థకాలను ప్రజలకు వివరించాలన్నారు. సమా వేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి నవరాత్రి వేడుకలు

- ప్రతిష్ఠించేందుకు విగ్రహాలు సిద్ధం
- ఏర్పాట్లు పూర్తి చేసిన భక్తజనం



ప్రతిమలను పరిశీలిస్తున్న భక్తులు

ఆదిలాబాద్: ఆదిశక్తి ఆగమనానికి సర్వం సిద్ధమైం ది. అమ్మవారిని నవరాత్రుల్లో కొలిచేందుకు భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా మండపాలను సుందరంగా తీర్చిది ద్దారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిమలు సిద్ధం అవుతున్నాయి.

శరన్నవరాత్రులు ఎందుకంటారంటే...

ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొద లు నవమి వరకు దేవీ నవరాత్రులు లేదా శరన్నవ రాత్రులుగా వ్యవహరిస్తారు. ఆశ్వయుజ మాసం నుంచి వర్ష ఋతువు వెళ్లి, శరత్ ఋతువు ప్రారం భం అవుతుంది కాబట్టి శరన్నవరాత్రులుగా పిలు స్తారు. ఈ ఋతువులో వర్షాకాలం ముగిసి చలికా లం మొదలవుతుంది. ఈ సమయంలో వాతావర ణంలో కలిగే మార్పులు అనేక రోగాలకు కారణమ వుతాయి. అందుకే ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుం చి నవమి వరకు శక్తి ఆరాధన పేరుతో ప్రజలంతా పరిశుభ్రంగా ఉండి ప్రత్యేక పూజలు చేస్తారు. ఎలాంటి రోగాలు కూడా దరిచేరవన్నది నవరాత్రి వేడుకల వెనుక ఉన్న సారాంశం.



ముస్తాబవుతున్న ప్రతిమలు



సిద్ధమైన విగ్రహాలు

ముస్తాబైన ప్రతిమలు..

మండపాల్లో ప్రతిష్ఠాపన కోసం అమ్మవారి విగ్రహాలకు కళాకారులు తుదిమెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే విగ్రహ నిర్మాణాలు పూర్తికాగా, వాటికి రంగులు, ఆభరణాలతో అలంకరిస్తున్నారు. జిల్లాలో దుర్గాదేవి ప్రతిమలతో పాటు శారదా దేవి ప్రతిమలను సైతం కొలువుదీరుస్తారు. భవానీ మాతను తొమ్మిది రోజులపాటు పూజిస్తారు. శారదా దేవిలను మాత్రం నవరాత్రులు ముగిసిన అనంతరం చాలా రోజులపాటు కొలిచి అనం తరం నిమజ్జనం చేస్తారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం



పార్టీలో చేరిన మహిళలతో శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయ కుడు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీ, శాంతినగర్, మహాలక్ష్మి వాడ, క్రాంతినగర్, తాటిగూడ, సంజయ్‌నగర్ కాలనీలకు చెందిన యువకులు, మహిళలు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ మోస పూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. ఎమ్మెల్యే జోగు రామ న్నను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి జిల్లాను ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. పేదలకు రేషన్ కార్డు ఇవ్వలేని అసమర్థుడన్నారు. గతంలో కాంగ్రె స్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని గుర్తుచేశారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, నాయకులు సంతోష్‌రావు, కృష్ణారెడ్డి, షకీ ల్, రవి, సయ్యద్ సుజాత్ అలీ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

ఉట్నూర్‌రూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించడం లో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లక్కారం లో గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల మెనిఫెస్టోను వివరించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేవలం మాటలకే పరిమితమైందన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, బిరుదుల జార్, దూట రాజేశ్వర్, జైవంరరావు, సీలాబాయి, రాధాబాయి, అన్న పూ ర్ణ, గంగాధర్, సలీం, రాహుల అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధర్మచక్ర పరివర్తన దినోత్సవం



ఇంద్రవెల్లి: ప్రార్థనలు చేస్తున్న బౌద్ధ భక్తులు



ఆదిలాబాద్ రూరల్: పూజలు చేస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబే ద్కర్ చౌక్‌లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం 67వ ధర్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకు మార్ హాజరయ్యారు. అనంతరం బుద్ధ వందన ఆలపించారు. జిల్లా అధ్యక్షుడు దయానంద కాంబ్లే, కార్యక్రమంలో యువరాజ్ మోరే, కుష్వర్త లాండ్గే, కాంతారావు, అమ్రపాలా దగ్గరే, రాజు హట్కర్, భీంరావ్, దాదాసాహెబ్ జాబడే పాల్గొన్నారు.

బౌద్ధ ధమ్మాన్ని విస్తరించాలి

ఇంద్రవెల్లి: బౌద్ధ ధమ్మాన్ని విస్తరించాలని అంబే ద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్య క్షుడు సోన్‌కాంబ్లే మనోహర్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో 68వ ధమ్మచక్ర పరివర్తన దినోత్సవం నిర్వహించారు. ముందుగా గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో నాయకులు కాంరాజ్ వాగ్మారే, మారుతి, సంతోష్, దత్త, రాజువర్ధాన్, దిలీప్ మోరే, సత్యా నంద్, సుభాష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మొదలైన బతుకమ్మ సంబురాలు



ఇంద్రవెల్లి: క్రిసెంట్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

ఇచ్చోడ: బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యా యి. శనివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ ఆడారు. తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలు మురిశారు. గేర్జం గ్రామంలో బతుకమ్మ సంబురాల కోసం గుంత ఏర్పాటు చేశారు. ప్రతీ రోజు తవ్విన గుంత వద్ద పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడతూ.. సంబురాలు జరుపుకుంటారు.

ఉట్నూర్‌రూరల్: బతుకమ్మ సంబురాలు ఊరూరా ప్రారంభమయ్యాయి. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని చైతన్య కళాశాల విద్యార్థినులు బతు కమ్మ ఆడారు. బతుకమ్మల ఊరేగింపు నిర్వహించి గంగన్నపేట నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రకాశ్, డైరెక్టర్లు పంద్ర జైవంత్‌రావు, దాసండ్ల ప్రభాకర్, రాజేశ్వర్, పొదిల సుదర్శన్, వైస్ ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

ఇంద్రవెల్లి: మండలంలోని క్రిసెంట్ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనం గా నిర్వహించారు. రకరకాల పూలతో బతుకమ్మల ను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వి ద్యార్థినులు చేసిన సంప్రదాయ నృత్యం ఆకట్టుకుం ది. అనంతరం గురుదేవ్ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ వినోద్, క్రిసెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల్లో రెండో రోజు శనివారం క్రీడా పోటీలు కొనసాగాయి. శుక్రవారం ప్రారంభమైన ఏడో జోన్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్ రీజియన్‌లలో గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబా ల్, లాంగ్ జంప్, హై జంప్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ లక్ష్మీకాంత్‌రావ్, పీఈటీలు గంగామణి, జ్యో తి, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

తాంసి: మండలంలోని వడ్డాడి శ్రీనరసింహ స్వామి ఆలయంలో శనివారం గ్రామస్తులు నిత్య అన్న దానం ప్రారంభించారు. అలాగే భజన కార్యక్రమా లు, పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీని వాస్, గ్రామస్తులు శ్రీకాంత్, గణపతి, అశోక్, మహి ళలు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలకు త్రీఫేజ్ కరెంటు



ప్రారంభిస్తున్న ఎస్ఈ సంపత్‌కుమార్

బజార్‌హత్నూర్: మండలంలోని గిరిజన గ్రామాలు ఉమార్ద(జి), డేడ్ర, మాన్కాపూర్, గిరిజాయి, ఇంద్ర నగర్, బద్దునాయక్‌తండాగ్రామాలకు ఎస్‌టీఎస్ డీఎఫ్ పథకం ద్వారా త్రీఫేజ్ కరెంటును విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ శనివారం ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ లైన్ పనులు పూర్తి కావడంతో వ్యవసాయా నికి సాగునీరు అందించే కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో డీఈ ప్రభాకర్, ఇచ్చోడ ఏడీఈ సుబ్రమణ్యం, ఏఈ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

జింకపిల్ల అప్పగింత

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామ సమీపంలో కుక్కలు జింకపిల్ల వెంట పడడంతో గమనించిన సతీష్‌రెడ్డి కుక్కలను తరిమివేసి జింకపిల్ల కాపా డాడు. వెంటనే ఫారెస్టు అధికారి ప్రణయ్ కు ఫోన్ చేసి అప్పగించారు. జింకపిల్ల చిన్నగా ఉండడంతో తల్లి దగ్గర వదిలేసేందుకు ప్రయత్నించారు.

అక్రమార్కులకు అనేక మార్గాలు

- నిగిని, రఘునాథ్‌పూర్ వద్ద లేని చెక్‌పోస్టులు
- ఈ మార్గాల గుండా మద్యం, డబ్బు తరలించే అవకాశం



సారంగాపూర్‌కు వెళ్లే దారి

బోథ్: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తు న్నారు. అయితే అక్రమార్కులు మద్యం, డబ్బు ర వాణా చేయడానికి అక్రమదారులు అనేక మార్గాలు వెతుకుతున్నారు. బోథ్ మండలంలోని ఘన్‌పూర్ వద్ద మహారాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. అయితే ఘన్‌పూర్ వద్ద తనిఖీలు ఉండడం తో మద్యం, డబ్బు చేరవేసేందుకు అక్రమార్కులు ఇతర మార్గాలను ఎంచుకుంటున్నారు.

మహారాష్ట్ర నుంచి నిగిని మీదుగా..

మహారాష్ట్ర నుంచి తెలంగాణ సరిహద్దు నిగిని మీ దుగా వాహనాల్లో సులభంగా బోథ్ మండల కేం ద్రానికి చేరుకోవచ్చు. పూర్తిగా అటవీ ప్రాంతం కావ డం, రోడ్డు సదుపాయం లేకపోవడంతో అక్కడ ఎలాంటి చెక్‌పోస్టులు ఏర్పాటు చేయలేదు. దీంతో ఈమార్గం గుండా మద్యం అధిక మొత్తంలో తర లిస్తున్నారు. రాత్రి వేళల్లో అక్రమార్కులకు ఈ రో డ్డు వరంగా మారింది.

సారంగాపూర్ నుంచి బోథ్ వరకు...

బోథ్ నియోజకవర్గ కేంద్రానికి రావాలంటే సారం గాపూర్ నుంచి అడెల్లి మీదుగా రఘునాథ్‌పూర్ మీదుగా బోథ్‌కు చేరుకోవచ్చు. రఘునాథ్ పూర్, అడెల్లి మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోంది. అయితే ఈ ప్రాంతం పూర్తిగా అటవీ ప్రాంతం కావ డంతో సులభంగా మద్యం, డబ్బులు తరలించే అవకాశం ఉంది.

చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి..

నిగిని, రఘునాథ్‌పూర్ గ్రామాల సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తేనే మద్యాన్ని, డబ్బులను అ డ్డుకునే అవకాశం ఉంటుంది. ఘన్‌పూర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు ముమ్మరం చేయడంతో అక్రమ మా ర్గాలను ఎన్నుకుంటున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మద్యం, డబ్బు రవాణా ఎక్కువగా ఉండే అవ కాశం ఉన్నందున ఇప్పుడే చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తే అక్రమ రవాణా ఆగే అవకాశం ఉంటుంది.

చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తాం



బోథ్ మండలంలో అంతరాష్ట్ర రహదారిపై ఘన్‌పూర్ వద్ద చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నాం. కాగా నిగిని, రఘునాథ్ పూర్ వద్ద త్వరలోనే చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తాం. మద్యం, డబ్బు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అన్నిచర్యలు తీసుకుంటాం.

– రాము, ఎస్సై, బోథ్

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

క్రైం కార్నర్..

తాంసి: భీంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా విక్రయిస్తున్న మహారాష్ట్ర మద్యాన్ని భీంపూర్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు భీంపూర్ మండలం లోని అందర్‌బంద్, గోముత్రి గ్రామాల్లో జైనథ్ సీఐ నరేష్ ఆధ్వర్యంలో భీంపూర్ పోలీసులు తని ఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన సురేఖ, సచిన్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు జైనథ్ సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 50వేల విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎస్సై లాల్‌సింగ్ నాయక్, సిబ్బంది గణపతి, గోకుల్, రాజు ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

దేశీదారు పట్టివేత

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌లో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను శనివారం సీసీఎస్ పోలీసులు పట్టుకు న్నారు. 8 దేశీదారు బాటిళ్లను సీజ్ చేశారు. వా రిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సాయినాథ్ తెలిపారు. ఎవరైన అక్ర మంగా బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమో దు చేస్తామని హెచ్చరించారు.

గుండెపోటుతో హమాలీ మృతి

బోథ్: మండల కేంద్రంలో సివిల్ సప్లై హమా లీగా పనిచేస్తున్న గుమ్ముల నర్సింగ్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. 20 సంవత్స రాలుగా హమాలీగా పని చేస్తున్నాడు. గతంలో ఆయనకు గుండెపోటు రావడంతో అప్పటి నుం చి పనులను వెళ్లడం లేదు. నర్సింగ్‌కు భార్య, ఐ దుగురు ఆడపిల్లలు ఉన్నారు. హమాలీ యూ నియన్ నాయకులు సంతాపం ప్రకటించారు.

మట్కా నిందితుడి అరెస్టు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌లో మట్కా నిర్వహిస్తున్న నిందితు డు యూనుస్‌ను సీసీఎస్ పోలీసులు శనివారం దాడిచేసి పట్టుకున్నారు. అతడి నుంచి రూ.2530 తో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకు న్నారు. కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ ఇన్‌స్పె క్టర్ సాయినాథ్ పేర్కొన్నారు. ఎవరైనా మట్కా ఆడితే సమాచారం ఇవ్వాలన్నారు.


లక్క సంచులు పట్టివేత

బోథ్: ధనియాల సంచుల మాటున లక్కను తర లిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు బోథ్ ఎఫ్ఆర్ వో ప్రణయ్ తెలిపారు. శనివారం మర్లపెల్లి, నిగిని గ్రామం మీదుగా బోథ్ నుంచి మహారాష్ట్ర లోని శివిని గ్రామానికి బోలెరో పికప్ వాహనం లో ధనియాలతో పాటు లక్కతో కూడిన సంచు లను తీసుకెళ్తుండగా పట్టుకున్నారు. ఇందులో ఆరు లక్క సంచులు లభ్యమైనట్లు పేర్కొన్నారు. వీటి విలువ రూ. 25 వేలు ఉంటుందని, తల్లారి నుంచి గొందియా వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు. ఇన్‌చార్జి ఎఫ్ఎస్‌వో కొసెరావు, మర్లపెల్లి ఎఫ్‌బీవో నాగోరావ్, రామ కృష్ణ, డ్రైవర్ జబీర్ ఉన్నారు.



పట్టుబడిన లక్క సంచుల వాహనం

నేడు రౌండ్ టేబుల్ సమావేశం



మాట్లాడుతున్న నాయకులు

ఎదులాపురం: ఆదివాసీ హక్కుల సాధన సమితి (ఏబీఎం) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌భవన్ లో ఆదివాసీ సమస్యలపై ఆదివారం రౌండ్‌టేబుల్ సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఏబీఎం డివిజన్ అధ్యక్షుడు దీపక్ గేడం తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీల ఐక్యతపై ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆదివాసీ సమాజం నుంచి సార్మేడిలు, విద్యార్థులు, విద్యావేత్తలు, యువకులు హాజరు కావాలని కోరారు.